తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
10 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

### కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే

# పట్టణం మరింత అభివృద్ధి



- ○ పెద్దపల్లిలో త్వరలో బైపాస్, ఆటోనగర్, ఐటీ పార్క్, అంబేద్కర్ భవనం, ఏర్పాటు
- ○ ప్రతి పేదవాడికి స్థలం లేకున్నా ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా అందిస్తాం
- ○ పెద్దపల్లిలో మున్సిపల్ జెండా ఎగరడం ఖాయం
- ○ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు ముగియడంతో పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని జండా చౌరస్తాలో మునిసిపల్ ఎన్నికల యుద్ధభేరి ప్రచార సభ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా మంత్రి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి మీ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు అహర్నిశలు కష్టపడి పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని నా దగ్గరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి 50 సార్లు నడిచి రోడ్డు రవాణా శాఖ అధికారులు దగ్గరికి అనునిత్యం వెళ్లి ముఖ్యంగా నన్ను వదలకుండా నిధులు మంజూరు చేస్తే రోడ్డులు, డ్రైనేజీలు, లైటింగ్, అలాగే బైపాస్ నిర్మాణానికి కృషి చేస్తున్నారని, అలాగే వ్యాపారుల వాణిజ్య యజమానులకు ఏలాంటి ఇబ్బంది కలవకుండా సాఫీగా పనులు సాగే విధంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డుల్లోనీ కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే పట్టణం అభివృద్ధి దిశగా మారుతుందని పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో ఇంకా ఎంతో అభివృద్ధి చేసి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని జోష్యం




చెప్పారు.పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. ఇప్పుడు ఇతర పార్టీల అభ్యర్థులకు ఓటు వేస్తే డ్రైనేజీలో వేసినట్టే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి అభ్యర్థులు ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో వార్డులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారని ప్రజలందరూ ఒకసారి ఆలోచించి ఓటు వేసే సమయంలో గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు, ఇందిరమ్మ ఇల్లు దశలవారీగా అర్హులైన పేదవారికి ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ఉంటుందని స్థలం లేని పేదవారికి కలెక్టర్ వారా ప్రభుత్వ స్థలం సేకరించి డబుల్ ఇల్లు నిర్మాణం చేపట్టి లబ్ధిదారునికి అందజేస్తామని అన్నారు. పట్టణ ఆటో కార్మికులకు ప్రభుత్వ స్థలం గుర్తించి ఆటోనగర్ ఏర్పాటుచేసి హిందూ నిర్మాణం చేపట్టే విధంగా తోడ్పడతామన్నారు.ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు అమలు చేసిందని, సన్న బియ్యం, ప్రజలందరూ హాస్పిటల్ వెళ్లిన, ఆదినూతన చికిత్స అందిస్తున్నారని, ప్రైవేట్ హాస్పిటల్లో ఖర్చుపెట్టిన డబ్బులు మిగతా 6లో

## సినిమా, నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

- ○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ○ ఆసక్తిగల అభ్యర్థులు ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తు సమర్పించాలి
- ○ 3 నెలల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ



**పెద్దపల్లి,ఫిబ్రవరి 09(జనంసాక్షి) :** సినిమా ,నిర్మాణ రంగాలలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ ఒ సోషల్ మీడియా మేనేజ్మెంట్ , కన్స్ట్రక్షన్ సేఫ్టీ, మెకానికల్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రిషన్ ఎన్విరాన్మెంటల్, సర్వేయర్, సూపర్వైజర్, మెకానికల్ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రాం వివిధ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సినిమా కోర్సు కు 10వ తరగతి, నిర్మాణరంగ కోర్సులకు డిప్లమా, ఐటిఐ, బీటెక్ ఉత్తీర్ణత ఉండాలని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సు పట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు ఫిబ్రవరి 20 లోపు నమోదు చేసుకోవాలని , ఇతర వివరాలకు 9963313318, 9000294176 నెంబర్ల నందు సంప్రదించాలని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో

## బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ కార్పొరేటర్లతో విజయం సాధిస్తుంది

❑కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు..



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :** కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి బీఆర్ఎస్ పార్టీ సమగ్ర ప్రణాళికతో, సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లిందని కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ..అభ్యర్థుల ఎంపికలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కీలక పాత్ర పోషిస్తూ, స్థానిక పరిస్థితులు, పార్టీ బలా బలాలు, పార్టీ నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, ఎన్నికల ఇన్చార్జ్ వినోద్ కుమార్ సలహాలతో సరైన నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల ఇన్చార్జ్గా వినోద్ కుమార్తో పాటు నరదాసు లక్ష్మణ్ రావు, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్తో సమన్వయంతో పని చేశామని తెలిపారు. తిరుగుబాటు అభ్యర్థుల ఉపసంహరణ కోసం నరదాసు లక్ష్మణ్ రావు, జీవీ రామకృష్ణారావు, ఎడ్ల అశోక్లతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, పార్టీ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సమస్యలను పరిష్కరించామన్నారు. ఒక వైపు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మరో వైపు వినోద్ కుమార్ (ఎక్స్ ఎంపీ)తో పాటు నరదాసు లక్ష్మణ్ రావు తో కలిసి నగరంలోని ప్రతి మూలను సందర్శిస్తూ ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకొని పార్టీ అభ్యర్థులకు మద్దతు కోరామని తెలిపారు. వార్డు స్థాయిలో పార్టీ కార్యకర్తల మధ్య ఐక్యతను బలపరుస్తూ, క్యాడర్ మధ్య ఉన్న అపోహలను తొలగించి సమన్వయంతో పని చేయించామని, ఇంటింటి ప్రచారం, వీధి మూల సమావేశాలు, కాలనీ సమావేశాలు నిర్వహించడంతో పాటు, కాలనీ అసోసియేషన్లు, అపార్ట్మెంట్ అసోసియేషన్లు తదితర వివిధ సంఘాలతో పరస్పర చర్యలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. డివిజన్ ఇన్చార్జ్ల నియామకంలో భాగంగా, ఎన్నికలు లేని నియోజకవర్గాల్లోని జిల్లా స్థాయి నాయకులను ప్రతి డివిజన్కు ఒక ఇన్చార్జ్గా నియమించామని, వారి ద్వారా అభ్యర్థుల ప్రచారానికి 6వ పేజీలో

# సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**గోదావరిఖని, జనంసాక్షి :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇందిరా నగర్ 27,29 డివిజన్ ప్రజలతో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లను గెలిపిస్తేనే డివిజన్లలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవు తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు నిజమైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తామని, ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. స్థలం ఉండి ఇల్లు లేని వారికి కూడా రూ. 5 లక్షల సహాయం అందిస్తామని చెప్పారు. ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా డివిజన్ల ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మంథనిలో క్లీన్ స్వీప్ చేస్తాం

## మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీను బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని మునిసిపల్ లో 13 స్థానాలకు 13 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకొని క్లీన్ స్వీప్ చేసి మంథని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో చివరి రోజు పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒకటవ వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య కు మద్దతుగా శ్రీనుబాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధికి చాలా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను నడుస్తున్నాయని, రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని శీను బాబు పిలుపునిచ్చారు.

## పద్మాజివాడి గ్రామంలో నీటి ఎద్దడి పై సమ్మర్ యాక్షన్ ప్లాన్



**సదాశివనగర్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి)**మండలం పద్మాజీవాడి గ్రామంలో ఖీచీూ ంఇ, గ్రిడ్ , పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని త్రాగు నీటి వనరులు, మోటార్లు, పైప్లైన్లు, ఓవర్హెడ్ ట్యాంకులను సమగ్రంగా పరిశీలించారు. వేసవిలో త్రాగునీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా అవసరమైన తక్షణ మరమ్మత్తులు, అదనపు ఏర్పాట్లు చేయాలని పాలక వర్గ సభ్యులు నిర్ణయించారు . ఈ కార్యక్రమంలో ప్రజల సహకారంతో నీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడానికై నిర్వహించారు. దీనిలో బాగా సర్పంచ్ లో కోటి సుబ్బారావు ఉప సర్పంచ్ నల్లవెల్లి రాజశేఖర్ నాగ గౌడ్ విట్టల్ శివరాజు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శాలువాతో సన్మానించిన శ్రీను బాబు



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండ లం కన్నాల సర్పంచ్ గా గెలుపొందిన మల్కా రామస్వామి, జీడి నగర్ సర్పంచ్ సూర రమ గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు సూర అంజి లను సోమవారం మంథనిలో కాంగ్రెస్ నాయకులు ఫీట్ల గోపాల్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్నాల వార్డు సభ్యులు కుడిక్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పాఠశాలలో వైభవంగా 40వ వార్షిక క్రీడా మహోత్సవం




**జనం సాక్షి రాయికల్:**రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల 40 సంవత్సరాల ప్రస్థానాన్ని ఘనంగా జరుపుకుంటూ నిర్వహించిన 40వ వార్షిక ఆన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు సమతుల్యతనిచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులు, అతిథుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల నాలుగు దశాబ్దాల విజయగాథను వివరిస్తూ రూపొందించిన ప్రత్యేక గీతాన్ని ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్ నాగార్జున తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమ ఆరంభంలో విద్యార్థులు ప్రదర్శించిన ఆహ్లాదకరమైన స్వాగత నృత్యం సభకు హాజరైన అతిథులను ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు నిర్వహించిన శాసనబద్ధమైన పరేడ్, రిబ్బన్స్, రింగ్స్, శారీ యాక్టివిటీ, యోగ చాప్ ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. బాలబాలికలు రూపొందించిన పిరమిడ్స్, సూర్య నమస్కారాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు ప్రదర్శించిన మాస్ డ్రిల్, ఏరోబిక్స్ కార్యక్రమాలు సభలో ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనం, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యతో పాటు శారీరక దృఢత్వానికి ప్రాధాన్యతనిస్తూ ప్రగతి పాఠశాల నిర్వహిస్తున్న ఇలాంటి కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. పాఠశాల చైర్మన్ మోర హన్మాండ్లు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రగతి పాఠశాల విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ సమాజానికి సేవలందిస్తున్నదని తెలిపారు. భవిష్యత్తులో మరింత నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం కొనసాగిస్తామని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ప్రగతి పాఠశాల ప్రధాన లక్ష్యమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు వారి అంతర్గత ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, పిఈటిలు విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రగతి పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకలు రాయికల్ పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# అవినీతికి తావులేకుండా..పారదర్శక అందిస్తాం



**మంథని, (జనంసాక్షి) :** మంథని మున్సిపల్ పీఠాన్ని తమ పార్టీకి అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తామని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కోసం ప్రతి వార్డుకు నలుగురితో కూడిన సిటిజన్ కమిటీలను నియమించనున్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన సోమవారం మంథని లోని 13 వార్డుల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటింటికి పథకాల అందజేస్తామని స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారం ,మౌలిక సదుపాయాల విస్తరణ,పారదర్శక పాలనతో పాటు సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పార్టీ అభ్యర్థులు ప్రజలకు భరోసా ఇవ్వాలన్నారు. ప్రజల విశ్వాసం, ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరూ ఘన విజయం సాధించి,మంథని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని పార్టీ నాయకత్వం ధీమా వ్యక్తం చేశారు. మంథని మున్సిపాలిటీ : "పదేళ్ల పాటు ప్రజలను గాలికొదిలేసి.. ఇవాళ ఎన్నికలు రాగానే దండాలు పెట్టుకుంటూ వస్తున్న నాయకులను నమ్ముదామా? పేదోడికి ఓ రేషన్ కార్డు ఇవ్వడానికి మనసు రాని వాళ్లకు మళ్లీ ఓట్లు వేయాలా?" అంటూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ సంక్షేమం అర్హుల దరిచేరకుండా వారిని నమ్మించి మోసం చేసిన ఘనత ముమ్మాటికీ వారిదేనని ఎద్దేవా చేశారు. ఇప్పుడు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు ఇచ్చి ఆకలి తీర్చామని, మేము ఇచ్చినటువంటి గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లే గాని,200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,రెండు లక్షల రుణమాఫీ, ఉచిత బస్సు,అది కాంగ్రెస్ మార్కు పాలన అని చెప్పారు. ఇప్పటికే మంథని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని, మంథని పట్టణం రాష్ట్రానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. అభివృద్ధి కావాలంటే హస్తం గుర్తుకే ఓటేయాలని, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు.

## విజయవాడ కరాటే టోర్నమెంట్‌లో డాక్టర్ బొల్లి ఐలయ్యకు ఘన సన్మానం



**చిగురుమామిడి ఫిబ్రవరి 10(జనంసాక్షి):** ఎంతోమంది విద్యార్థులకు కరాటే నేర్పి రాష్ట్ర,జాతీయస్థాయిలో రాణిస్తున్నటువంటి ప్రముఖ కరాటే మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు అభినందనలు వెలువెత్తాయి. ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని విజయవాడలో జరిగినటువంటి ఎన్టీఆర్ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య రేఫరీగా వ్యవహరించి అందరి మనలను పొందిన సందర్భంగా అక్కడి కరాటే మాస్టర్ లుఘన సన్మానం చేశారు. ఈ సన్మానంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ రవిబాబు,తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇన్స్పెక్టర్ రాపోలు సుదర్శన్ ఈ టోర్నమెంట్ సందర్భంగా బొల్లి ఐలయ్యకు ఘన సన్మానం చేసి మొమెంటో అందజేసి శాలువా కప్పి సన్మానం చేసినట్టు డాక్టర్ ఐలయ్య సంతోషం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ హాయాంలో మంథని రూపురేఖలు మార్చినం



## బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, (జనంసాక్షి) : బీఆర్ఎస్ హాయాంలో మంథని రూపురేఖలు మార్చామని.. ఈనెల 11న జరిగే మంథని మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆదరించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చివరిరోజున పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో ఆయన మాట్లాడుతూ.. అరువై ఏండ్ల పాలనకు పదేళ్ల పాలనను బేరీజు వేసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా తన భార్య మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉన్న సమయంలో అభివృద్ధికి బాటలు వేసి మంథని పట్టణ రూపురేఖలు మార్చిన విషయం అందరికి తెలుసునన్నారు. ఓ వైపు పట్టణ అభివృద్ధి చేసుకుంటూనే మరోవైపు ప్రజలను కడుపులో పెట్టుకుని వారి కష్టాలు తీర్చామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలో ఉన్నా ప్రజలకు కష్టాలు, కన్నీళ్లు తప్పలేదని, ప్రజలను హింసపెట్టి లూటీ చేశారన్నారు. రెండేళ్లుగా ఇక్కడ పెద్ద పదవిలో ఉంటున్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధి, మన పిల్లల భవిష్యత్ గురించి ఒక్కశాతం కూడా ఆలోచన చేయాలేదన్నారు. పరిశ్రమలు, ఇండస్ట్రీలు ఆయన చేతుల్లోనే ఉన్నా ఎవరికి ఉద్యోగాలు పెట్టించలేదని, ఇక్కడ వ్యాపారాలు పెంచేలా, కులవృత్తులను రక్షించేలా ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు రక్షణగా ఉండేది కేవలం బీఆర్ఎస్ పార్టీనేననే విషయాన్ని గుర్తించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వార్డులోని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవీల అవగాహన



**ముత్తారం ఫిబ్రవరి 09(జనంసాక్షి)**ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవీల అవగాహన సైబర్ భద్రతపై ఖాతాదారులకు రైతులకు ప్రజలకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముత్తారం మండల ఓడేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేడిసిసి బ్యాంక్ మేనేజర్ వి. బి.ప్రసాద్ మాట్లాడుతూ,పిఎంజేజేబివై-436/-రూపాయలు పిఎంఎస్బివై-20/-రూపాయలను బ్యాంకులో ఉన్న ప్రతి ఖాతాదారులు ఇన్సూరెన్స్ చేసుకోగలరని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు పిఎంజెబివై వర్తిస్తుందని 70 సంవత్సరాల పైబడిన వారికి పీఎం ఎస్బిఐ ఇన్సూరెన్స్ వర్తిస్తుందని బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా బ్యాంకుల సేవల పేరుతో సైబర్ నేరగాళ్లు ఓటిపి,ఏటీఎం పిన్ నెంబర్స్ పంపించి మోసం చేస్తున్నారని అలాంటి వాటికి ఎవరు కూడా స్పందించవద్దని తెలిపారు. బ్యాంకు అధికారులు ఎవరైనా ఉద్యోగి ప్రత్యక్షంగా తప్ప పరోక్షంగా వ్యక్తిగత వివరాలను సేకరించరనితెలిపారు. ఏపీకె లింక్స్ గాని వాట్సాప్ లింక్స్ గాని ఓపెన్ చేయవద్దని తెలియపరిచినారు ఇందులో భాగంగా కే డి సి సి బ్యాంక్ కొత్తగా సౌభాగ్య ఫిక్స్ డిపార్ట్ స్కీమ్ తీసుకురావడం జరిగినది దీని యొక్క కాలపరిమితి 333 రోజులకు 8.5% వడ్డీ అన్ని బ్యాంకుల కంటే అత్యధిక వడిని పొందవచ్చని తెలియజేసినారు, ఈ అవకాశం 31 మార్చ్ 2026 వరకు మాత్రమే ఉంటుందని కావున అందరూ సద్వినియోగం చేసుకోగలరు కోరడం జరిగినది అలాగే బ్యాంకు నందు ప్రతి ఒక్కరికి ఎస్బి అకౌంట్ ఓపెన్ చేసుకోవాలని కోరారు. బ్యాంకు నుంచి వివిధ అనేక రుణములు క్రాప్ లోన్స్ మార్ట్ గేజ్ లోన్స్ ఎడ్యుకేషన్ లోన్స్ హౌసింగ్ లోన్స్ వివిధ రుణములు ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడేడు సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయితీ కార్యదర్శి బుర్ర రాజేందర్, క రైతులు, బ్యాంక్ ఖాతాదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ యాప్ తో సజావుగా యూరియా పంపిణీ

## మండల వ్యవసాయ అధికారి వినోద్

**పిట్లం ఫిబ్రవరి 09(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇకనుంచి యాప్ డౌన్లోడ్ చేసుకొని ప్రాథమిక సహకార సంఘం లేదా డీలర్ల వద్ద బుక్ చేసుకున్న 24 గంటల వరకు ఐడి ద్వారా యూరియా తీసుకోవడానికి సవ ౦యం ఉంటుంది 24 గంటల లోపు యూరియా తీసుకోకపోతే ఆ బుకింగ్ రద్దు అవుతుందని మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పిట్లం మండల పరిధిలోని రైతులకు అవగాహన సదస్సులు కల్పించి యాప్ ద్వారా సుమారుగా 200 మంది రైతులు గాను 330 యూరియా బస్తాలు యాప్ ద్వారా కొనుగోలు చేసుకున్నారని తెలిపారు. బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉన్నచో సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి కి సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు సురేష్, వీణ, ప్రదీప్, ఫర్టిలైజర్ షాప్ డీలర్ గంగ ప్రవీణ్, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు




# మిషన్ భగీరథ అధికారులు సర్పంచ్ పరిశీలన



**ముస్తాబాద్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం చికోడ్ గ్రామంలో మంచినీటి సరఫరా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న మిషన్ భగీరథ అధికారులు ఏయ్ దివ్య, సర్పంచ్ బొమ్మెన ఆంజనేయులు, అధికారులతో గ్రామంలోని నీటి సమస్య అధికారులకు వివరించారు. అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి చీకోడు గ్రామంలో నీటి సమస్య లేకుండా పూర్తి బాధ్యత తీసుకొని ఏర్పాటు చేస్తామని మిషన్ భగీరథ ఏఈ దివ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వహీద్ , పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, కరోబార్ నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

## సఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రావు



**ముత్తారం ఫిబ్రవరి 09(జనంసాక్షి )**దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిందని, వీటి రద్దు కోసం దేశవ్యాప్తంగా ఈనెల 12న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను కార్మిక సంఘాలు,కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు పిలుపునిచ్చారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ వల్ల 29 కార్మిక హక్కులుగా ఉన్న చట్టాలు రద్దు అయ్యాయని, దీనివల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ కోడ్‌లను కేరళ రాష్ట్రం ఒక్కటే అమలుకు నిరాకరిం చిందని తెలిపారు. కొత్త చట్టాల వల్ల కార్మికులు హక్కులు కోల్పోయి,యాజ మాన్యాలకు బానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల కార్మికులు రూ.26వేలు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 జరిగే సమ్మెకు ఇప్పటి నుండే కార్మిక వర్గం సిద్ధం కావాలని,ఆరోజు ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు జరిగే ర్యాలీకి కార్మిక వర్గం అంత పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్,శోభ,సుమతి,నాదం,శ్రీనివాస్,రాజ్ కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మల్యాల నర్సారెడ్డి



**ఆర్మూర్,ఫిబ్రవరి 9(జనంసాక్షి):**ఆర్మూర్ పటణానికి చెందిన నిజామాబాద్ జిల్లా యువజన విభాగం నాయకులు, విద్యార్థి దశ నుండే ఉద్యమంలో పాల్గొన్న నాయకుడు మల్యాల నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి మూడు వందల మంది యువతతో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జీవన్ రెడ్డి ప్రధాన అనుచరుడుగా ఉన్న నర్సారెడ్డి జీవన్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అలాగే నర్సారెడ్డి తండ్రిగారి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్థులు బబ్లూ,దినేష్,క్రాంతి చేరిన నాయకులు అరవింద్,వినయ్, తరుణ్, వంశీ, అజయ్, మోసిన్ తదితరులు ఉన్నారు.

# ఆర్మూర్‌లో పోటీ..? హైదరాబాద్‌లో దోస్తానా..




**ఆర్మూర్,ఫిబ్రవరి 9 (జనంసాక్షి):**ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలలో వివిధ పార్టీ నాయకుల ప్రచార పర్వం రసవత్తరంగా కొనసాగుతుంది. బిజెపి,బి ఆర్ఎస్, కాంగ్రెస్,దఇండిపెండెంట్ ల అభ్యర్థులు బరిలో ఉండి పోటాపోటీ కనబరుస్తున్నారు. ప్రధానంగా ఎన్నికల్లో ఓ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కించుకోవాలన్న ఉద్దేశంతో ఆ వార్డులో బిజెపి అభ్యర్థిని నిలపకపోవడం కమలం పార్టీని చితికెలా పడేలా చేసింది. ఈ ప్రచారం కాస్త మున్సిపల్ ప్రజలందరికీ బట్టబయలు కావడంతో ఆర్మూర్ లో పోటీ..? హైదరాబాదులో దోస్తానా..? పక్క ప్రణాళికగా బిఆర్ఎస్ పార్టీ ప్రచారం గట్టి అభ్యర్థులను ముందే పట్టుకోవడంతో బిఆర్ఎస్ పార్టీకి పదికి పైగా స్థానాలు దక్కించుకునేలా అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి సర్వేలతో టికెట్లు కేటాయింపు జరిగిన,ప్రతి అభ్యర్థి విషయంలో పక్కగా జరగకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి మిగతా స్థానాలు దక్కేలా కనబడుతుంది. కాంగ్రెస్ ఉన్నత శ్రేణి నాయకులు మున్సిపల్ ఎన్నిక లకు ప్రచారం చేసిన ఫలితం మాత్రం మిగతా స్థానాలు అని వార్డు ప్రజలు ఖరారు చేస్తున్నారు. మిగతా స్థానాల్లో సైతం ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులకు సునాసాయంగా విజయం వరిస్తుందని తెలుస్తోంది. ఏది ఏమైనా ఇంకాస్త గట్టిగా ప్రయత్నిస్తే మార్పులు, చేర్పులు జరిగే అవకాశం ఉందని ప్రజలు అంటున్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం

**ముస్తా బాద్ ఫిబ్రవరి 9 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు ఒకరోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు రోల్ టీచర్లుగా పాత్రలు పోషించి విద్యార్థిని విద్యార్థులకు తరగతులు బోధించడం జరిగింది. హెచ్.ఎం.లు గా బత్తుల సంజన, నాయిని యశ్వంత్ రెడ్డి, డీఈవోగా నిమ్మల వైష్ణవి లు మరియు వివిధ రకాల సబ్జెక్ట్ టీచర్లుగా విద్యార్థిని విద్యార్థులు పాత్రలు పోషించడం జరిగింది.

# రామంచ శివారులో ఇసుక తవ్వకాలను అడ్డుకున్న రైతులు..

❑ఇసుక తవ్వకాలతో భూగర్భజలాలు అడుగంటుతాయని ఆందోళన.. ❑ ఇసుక తరలించాలని చూస్తే యుద్ధమే..



**చిగురుమామిడి ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామ శివారులో కడెం మిడ్ మానేరు తిమ్మాపూర్ డ్యాం,నీటి స్టోరేజ్ నుండి పూడిక తీత అంటూ ఇసుక తరలించాలని చూస్తే యుద్ధం తప్పదని రామంచ రైతులు తేల్చి చెప్పారు.రామంచ గ్రామ శివారులో ఇసుక తీయడని అక్కడి రైతులు గ్రామస్తులు అడ్డుకున్నారు.జెసిబి యంత్రాలతో ఇసుక తీసుకుపోవడానికి గత మూడు రోజుల నుండి ప్రయత్నం చేస్తుండగా అక్కడి రైతులు అడ్డుకొని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు.దీంతో అక్కడికి చేరుకున్న చిగురుమామిడి తాహాసిల్దార్ ముద్దసాని రమేష్, ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకోగా వారి ముందే నిరసన తెలిపారు.ఇసుక తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటపొలాలు ఎండిపోయే పరిస్థితి ఉందని రైతులు,గ్రామస్తులు అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఇసుక తీసే పనులు నిలిపివేయాలని ఇరిగేషన్ అధికారులకు తహసిల్దార్ తెలిపారు.ఇసుక తవ్వకాలను అడ్డుకున్న వారిలో గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి,టాక్టర్స్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు నమలికొండ సతీష్, గ్రామస్తులు దొబ్బల బాబు, సిద్ధంకి రాయమల్లు,వరుగాల ఐలయ్య,సిద్దెంకి అనిల్,చెరుకు నవీన్,తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో

# బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ కార్పొరేటర్లతో విజయం సాధిస్తుంది

పూర్తి సహకారం అందించాలని ఎన్నికల ఇన్‌చార్జ్ వినోద్ కుమార్ ఎప్పటికప్పుడు ఫోన్ కాన్ఫరెన్స్‌ల ద్వారా సూచనలు ఇస్తూ సమన్వయం చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో కరీంనగర్‌లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, స్మార్ట్ సిటీ పనులు, మౌలిక వసతుల అభివృద్ధిపై ఆధారాలతో కూడిన ప్రత్యేక పాంప్లెట్‌ను విడుదల చేసి ప్రతి ఇంటికి పంపిణీ చేశాం. రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి సరిపడా ప్రచార సామగ్రి అందించి ఎన్నికల ప్రచారాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. అదేవిధంగా, బీఆర్ఎస్ పార్టీపై, కేసీఆర్‌పై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలను బీఆర్ఎస్ పార్టీ అన్ని స్థాయిల్లో సమర్థవంతంగా తిప్పికొట్టిందని, కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో ఆయన పాత్రపై ప్రజల్లో ప్రశ్నలు లేవనెత్తుతూ వాస్తవాలను ప్రజల ముందుంచిందని, వార్డు వారీగా పార్టీకి లభిస్తున్న స్పందన, క్యాడర్ పనితీరు, ప్రజల మద్దతును విశ్లేషించిన అనంతరం, కరీంనగర్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజారిటీ కార్పొరేటర్లతో విజయం సాధిస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై పకడ్బందీగా నిఘా

❑అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి ❑ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు ❑స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి ❑ ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార చేయరాదు ❑ఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు




**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :** మున్సిపల్ కార్పొరేషన్ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు .గోదావరిఖని-2 టౌన్ సీఐ ఎన్. ప్రసాదరావు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.
తేదీ:09.02.2026 సోమవారం 05:00 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరారు.



# 12న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## సమ్మె పోస్టర్ విడుదల చేసిన ఇఫ్టూ నాయకులు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :**
ఈ నెల 12న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్ పిలుపునిచ్చారు. ఆర్జీ-2 డివిజన్ పరిధిలో ఇఫ్టూ ఆధ్వర్యంలో పోతన కాలనీ, 8వ కాలనీ జోన్లలో సమ్మె పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాలుపడుతూ కార్మికులను పెట్టుబడిదారులకు, కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడి నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ. గట్టయ్య, గుంతల రాజేశం, ఈ .శంకరమ్మ, ఈశ్వరమ్మ, దాసరి విజయలక్ష్మి, కమల, పద్మ, ఈ. మల్లేష్, ఈ. శంకర్, ఆవునూరి వెంకటస్వామి, ఈ. నగేష్, పెద్ద కమల, పోచమ్మ, బండి ఎల్లక్క, దుర్గమ్మ , ఓదెలు, ఎం. కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్ కాంగ్రెస్ కార్పోరేటర్ గెలుపు బాటలో పయనం

## చక్రపాణిని స్వాగతిస్తున్న డివిజన్ ప్రజలు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :**
నగర కార్పోరేషన్ పరిధిలోని 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేవనపల్లి చక్రపాణి గెలుపుబాటలో పయనిస్తున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. సోమవారం హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. ఆయనకు మద్దతుగా స్థానిక ప్రజలు స్వాగతిస్తున్నారు. చక్రపాణి చేసే సామాజిక సేవలను ఆకర్షితులై తమలో ఒక్కడిగా పేరు తెచ్చుకున్నాడని పలువురు తెలిపారు.

**డివిజన్ అభివృద్దే ధ్యేయం...కార్పోరేటర్ అభ్యర్థి చక్రపాణి**

18వ డివిజన్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ కార్పోరేటర్ అభ్యర్థి దేవనపల్లి చక్రపాణి అన్నారు. సోమవారం హోరాహోరీగా ప్రధాన వీధుల్లో ప్రచారం నిర్వహించారు. తాను చేసిన సామాజిక సేవలు, డివిజన్ ప్రజలను కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం జరిగిందన్నారు. ఈసారి డివిజన్ ప్రజలు చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



# అబాకస్‌లో శ్రీవాణీ విద్యార్థుల ప్రతిభ

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :**
పట్టణములోని శ్రీవాణి కిడ్స్ పాఠశాల విద్యార్థులు అబాకస్‌లో అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆదివారం కరీంనరగ్ జిల్లా కళ్యాణి గార్డెన్స్‌లో ఆర్‌కే ఓలంపియాడ్ వారి ఆధ్వర్యంలో జిల్లా లెవల్ అబాకస్ పోటీలను నిర్వహించారని పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా తమ పాఠశాల చిన్నారులు ఈ పోటీల్లో జె. రేయాన్స్, బి. శ్రేయాన్, బి. గురుసాయినందన్‌లు అత్యంత ప్రతిభ కనబరిచి ఎన్. శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలను అందుకున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి గెలుపొందిన విద్యార్థులను అభినందించి వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. గూళ్ల మానస, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# నూతన బంకర్‌ను పరిశీలించిన డైరెక్టర్ తిరుమల్‌రావు

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా సిహెచ్‌పిలో సోమవారం డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) తిరుమల్ రావు ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్యతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న 5 ఎంటీఏ బంక ర్లను, వాటికి సంబంధించిన ఫీడర్లను, బెల్ట్ ద్వారా బొగ్గు సరఫరా జరగడానికి నిర్మితమవుతున్న పనులను క్షుణంగా పరిశీలించారు. ఆనంతరం సంబంధిత అధికారులను, కాంట్రా క్టర్ లను జరుగుతున్న పనులను అడిగి తెలుసుకొన్నారు. త్వరితగతిన పనులు రక్షణతో పూర్తి చేయలని పలు సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏజీఎం సుజన్ మెహ్రా, సిహెచ్‌పి ఇంజనీర్ శ్రీనివాస్, గబేలా, సివిల్ ఎస్ఈ బాలరాజు, వినాయక్. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, పిపి రాజయ్య, శ్రీనివాస్, మహబూబ్‌ఆలీలు ఉన్నారు.

# అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలి

○కొత్తగట్టు గ్రామస్థుల ఆందోళన
○గ్రామపంచాయితీకి కార్యాలయానికి గ్రామస్థులే వెల్లే దారి లెధు
○స్మశానవాటిక కు వెల్లాలంటే రోడ్డు దాటలేని పరిస్తితి



**శంకరపట్నం ఫిబ్రవరి09 (జనంసాక్షి):** శంకరపట్నం మండలం కొత్తగట్టు జీపి ఎదురుగా ఔఊ– 563 రహదారి పైన గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. కొత్తగట్టు, గొల్లపల్లి గ్రామాల మీదుగా నాలుగు లైన్ల రహదారి నిర్మాణం జరుగుతుంది. రోడ్డు నిర్మాణం వల్ల గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారికి విన్నవించారు. గ్రామం నుండి గ్రామపంచాయతీకి, శృశాన వాటికకు వెళ్లే దారిలేకుండా పోయిందని దీనికి అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరారు. కాగా ఈ రహదారి నిర్మాణంతో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం, స్మశాన వాటిక, విద్యుత్ సబ్ స్టేషన్, వందల ఎకరాల వ్యవసాయ సాగు భూములకు, రోడ్డు అత్యంత ఎత్తులో నిర్మాణం జరుగుతూ గ్రామంలోనికి వెళ్లే దారి లేకుండా పోయింది.నూతన రహదారిపై గ్రామంలోనికి వెళ్లడానికి యూటర్న్ ఇవ్వలేదని, దీంతో గ్రామంలోనికి వెళ్లే మార్గాన్ని కోల్పోతున్నామని గ్రామస్తులు ఆరోపించారు. రోడ్డు పక్కనే నిర్మిస్తున్న కాలువతో గ్రామంలోని మురికి కాలువల నుండి వచ్చే నీరు పలికి వెళ్ళిపోకుండా నిలిచిపోయి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నామని వాపోయారు. ప్రణాళికేతర రోడ్డు నిర్మాణంతో గ్రామంలోని రహదారులు కోల్పోతున్నామని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలోనికి, పంచాయతీ కార్యాలయం, సబ్ స్టేషన్, స్మశాన వాటిక, వ్యవసాయ సాగు భూములకు వెళ్లే విధంగా అండర్ పాస్ నిర్మించాలని గత 10రోజులుగా పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు కలిసి పోరాటం చేస్తూ రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. నిర్మాణ సంస్థ బాధ్యులు పరిశీలించి హామీ ఇచ్చి మాట తప్పుతున్నారని, రోడ్డు పనులు కొనసాగిస్తుండడంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నూతన నిర్మాణ రోడ్డుపై శిబిరంలో నిరసన కార్యక్రమము చేపట్టారు. సమాచారం అందుకున్న నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కొత్తగట్టుకు చేరుకొని గ్రామస్తుల విన్నపాలను విని గ్రామ రహదారులను, రోడ్డు నిర్మాణాన్ని, బ్రిడ్జ్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఈ సమస్యపై ఉన్నత అధికారులకు నివేదిక సమర్పించి అండర్పాస్ నిర్మాణ విషయంలో సహకరిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాడ సుజాత రాజిరెడ్డి, ఉప సర్పంచ్ వెంగళ వీరేందర్, వార్డు సభ్యుడు పిట్టల సమ్మయ్య, దేవస్థాన చైర్మన్ కోరెం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మొకిరాల కిషన్ రావు, మాజీ చైర్మన్ సాగి మలహాళ్ రావు, మాజీ ఉపసర్పంచ్ సతీష్ రెడ్డి, నర్సింగోజు రవీంద్రాచారి తదితరులు గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ సహకార సంస్థ సీఈఓ ప్రకాష్ రెడ్డి..**



**వీణవంక ఫిబ్రవరి 9 (జనంసాక్షి)**
వీణవంక ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ లో సభ్యత్వం పొందడానికి వచ్చిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వీణవంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ సీఈఓ చందుపట్ల ప్రకాశ్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. వీణవంక సహకార సంస్థ ఎఫ్పీఓ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కు ఎంపిక కావడం జరిగిందని,ఈ సంస్థలోసభ్యత్వం కోసం 2 వేల రూపాయలు చెల్లించాలని అన్నారు. ఇందులో 750 మంది సభ్యులకు మాత్రమే అవకాశం ఉందని,కావున సొసైటీ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సంస్థలో సభ్యుల వ్యవసాయ అవసరాల నిమిత్తం వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కొనుగోలుతో పాటు సభ్యుల ఆర్థికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంచే నిధులు మంజూరు చేయబడతాయని ఈ సందర్భంగా సీఈఓ ప్రకాశ్ రెడ్డి తెలియజేశారు.

# ఆదర్శ మున్సిపల్ గా తీర్చిదిద్దుతా

**- 14 వార్డుల్లో సమస్యలను పరిష్కరిస్తా**

**- -చొప్పదండిలో ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చొప్పదండి, ఫిబ్రవరి 9 (జనంసాక్షి ):**
చొప్పదండి మున్సిపల్ కు అత్యధిక నిధులు తీసుకువచ్చి చొప్పదండి మున్సిపల్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చొప్పదండి మునిసిపాలను ఆదర్శ మున్సిపల్ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి పట్టణంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. చొప్పదండి పట్టణంలో మినీ స్టేడియం నిర్మాణానికి కుడి చెరువు మినీ ట్యాంక్బండ్ గా తీర్చి దిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. గుమ్లాపూర్ లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి సభలో చొప్పదండి మున్సిపల్ అభివృద్ధికి కావలసిన పనుల వివరాల జాబితాను ముఖ్యమంత్రికి అందజేశానని చొప్పదండిని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని పేర్కొన్నారు .11 వ తారీకు జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరికీ గెలిపించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి ,వల్లాల కృష్ణ హరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, 14 వార్డుల అభ్యర్థులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 11న వేతనంతో

# కూడిన సెలవు మంజూరు

**- జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**

**- దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**
ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి వాణిజ్య, దుకాణం, వ్యాపార సంస్థలలో పని చేసే కార్మికులకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేసే ఉద్యోగులు సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని దుకాణ, వాణిజ్యసంస్థల యజమానులకు, వ్యాపార సంస్థల యజమానులు ఫిబ్రవరి 11 బుధవారం రోజున మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పని చేయుచున్న కార్మికులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనం తో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ జరిగే సమయంలో షిఫ్ట్ లో ఉన్న ఉద్యోగులకు, ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు సిబ్బందికి కూడా తప్పనిసరిగా వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1988 చట్ట ప్రకారము యజమానులు తప్పనిసరిగా మూసివేసి కార్మికులకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకొబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ లోకి శ్రీమాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ వంశీ**



**పెద్దపల్లి,ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**
పట్టణానికి చెందిన శ్రీ మాత డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ కాసర్ల రాజు సోమవారం న్యూ డిల్లీలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీ మాత డెవలపర్స్ చైర్మన్ కాసర్ల రాజు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నట్లు ప్రకటించగా ఆయన కోరిక మేరకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కాసర్ల రాజు కృషి చేయాలని కోరారు. అనంతరం కాసర్ల రాజు మాట్లాడుతూ తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి పూర్తి విధేయుడుగా ఉంటూ పలు కార్యక్రమాల్లో చురుకుగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీమత డెవలపర్స్ డైరెక్టర్లు కోట మల్లేష్, బొడ్డు సుమన్, బొడ్డుపల్లి రవి, బండ రాజయ్య, వేల్పుల రమేష్, ఓ శ్రీధర్. సంపత్, సురేష్, శ్రీనివాస్, మల్లేష్, సతీష్ ఉన్నారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్‌పార్టీ నాయకులు అల్లంసతీష్,తదితరులు పాల్గొన్నారు.

# భాకం సాయి కిరణ్ గెలవాలని చర్చిలో ప్రార్థనలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**
ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భాకం సాయికిరణ్ ఆదివారం గుడ్ సమ్మారిటన్ చర్చిలో పాస్టర్ న్యాతరి ప్రకాష్ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం భాకం సాయికిరణ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ఏసుక్రీస్తు దీవెనలు భాకం సాయి కిరణ్ కు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా బాకం సాయికిరణ్ మాట్లాడుతూ, యేసు క్రీస్తు ప్రభు వు సిలువకు వేయబడి పాప పరిహారార్థమై ప్రజల కొరకు మరణించి తన రక్తాన్ని ధారపోశాడని, ఏసుక్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని, ఏసుక్రీస్తు సిలువకు వేయబడిన తర్వాత మరణించి మూడు రోజులకు సమాధిలోనుండి తిరిగి లేచారని స్పష్టం చేశారు.ఏసుక్రీస్తు ఆశీర్వాదంతో, తాను ఆరవ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా చేతి గుర్తు పై భారీ మెజార్టీతో గెలిపించాలని ఏసుక్రీస్తును వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్ రావు, నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, సీనియర్ కాంగ్రెస్ నేతలు న్యాతరి దేవేందర్, న్యాతరి దుర్గయ్య, కోట సమ్మయ్య, కోట శ్రీనివాస్, కోట వెంకటేష్, ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి మున్ను, మామిడిపల్లి శ్రీకాంత్, న్యాతరి శంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సిబ్బందికి అవగాహన సదస్సు..

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబందించి ఫిబ్రవరి 13న ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాలు పంచుకునే సిబ్బందికి సోమవారం ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌లోని కాకతీయ కళ్యాణ మండపంలో శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ సూపర్ వైజర్లు గా 72మంది, కౌంటింగ్ అసిస్టెంట్‌లుగా 144మందిని నియమించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్ఓ ఆంజనేయులు,ఎసిపి శ్రీహరి,టిపిఎస్ నవీన్, శిక్షకులు కేడశీ శ్రీనివాస్, జక్కం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ తెలంగాణకు శనిలా దాపురించాడు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు గుణపాఠం చెప్పాలి
- చొప్పదండి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్



**చొప్పదండి ,ఫిబ్రవరి 9 (జనం సాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు శనిలా దాపరిచాడని మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. చొప్పదండి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల లో భాగంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ తో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి ఒక్కటి కూడా నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి ప్రజలకు చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహించారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన నడుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆసరా పెన్షన్లు రెట్టింపు చేస్తానని, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష 16 వేల తో పాటు తులం బంగారం ఇస్తానని రైతు బంధు 15000 ఇస్తానని, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని ప్రజలను నమ్మబలికి మోస పూరిత హామీలను ఇచ్చి ఓట్లు వేయించు కొని ప్రజలను మోసం చేశారని ఆరోపిం చారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఫోన్ కాల్ తో ఇంటికి యూరియా వచ్చేదని ఇప్పుడు యూరియా కోసం షాపుల ముందు చెప్పుల క్యూ లైన్ పెట్టి పోతే చెప్పులు పోయే పరిస్థితి వచ్చింది కానీ యూరియా మాత్రం దొరకకుండా ప్రజలు నానా రకాల ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ హయాం లోనే చొప్పదండిలో డిగ్రీ కళాశాల మంజూరు చేసి డిగ్రీ కాలేజ్ కు పక్కా భవనం నిర్మించామని, డిగ్రీ కళాశాల ప్రారంభమైన విద్యార్థులు రాక ఆ డిగ్రీ కళాశాల గంగాధర కు షిఫ్ట్ కావడం జరిగిందని ఇది తెలువక చొప్పదండికి డిగ్రీ కళాశాల నేనే మంజూరు చేశానని చొప్పదండిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న చొప్పదండిని మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి సెంటర్ లైటింగ్ పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను, వంద పడకల ఆసుపత్రి పనులను ప్రారంభించామని రెండేళ్లు కావస్తున్న ఆ పనులను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన పేర్కొన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ నిలబెట్టిన 14 మంది అభ్యర్థులను 14 వార్డులో గెలిపించి మున్సిపల్ గులాబీ జెండా ఎగరవేస్తే ప్రజల్లో అవిశ్వాసం వచ్చిందని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చే అవకాశం ఉంటుందని ప్రజలకు సూచిం చారు. ఈ నెల 11న నిర్వహించే ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు .కార్యక్రమంలో టిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టిఆర్ఎస్ పార్టీ 14 వార్డుల అభ్యర్థులు మాజీ జెడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య మాచర్ల సౌజన్య -వినయ్, సర్పంచులు బంధారపు అజయ్ కుమార్ గౌడ్ ,మాజీ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ ,గడ్డం చుక్కారెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బత్తిని సంపత్, నాయకులు నలుమాచు రామకృష్ణ, వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటింగ్ విధానం పై అధికారులకు శిక్షణ తరగతులు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :** మున్సిపల్ లో ఈనెల 11న జరగనున్న కౌన్సిలర్ ఎన్నికలలో ఓటు వేసే విధానంపై అధికారులకు పాటించవలసిన నియమ నిబంధనలను శిక్షణ తరగతులను నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్లో అసిస్టెంట్ డిస్టిక్ ఎలక్షన్ అథారిటీ, మున్సిపల్ కమిషనర్ టి రమేష్ మున్సిపల్ ఎన్నికలలో పాల్గొననున్న అధికారులకు సూచనలు సలహాలు అందించారు.ఎన్నికల ముందు రోజు పొందే సామాగ్రి తో పాటు అధికారులు తీసుకోవలసిన వివిధ జాగ్రత్తలు ఓటర్లు ఓటు వేసే విధానం వేయించే పద్ధతి ఆర్వోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏజెంట్లు ప్రజలు వేసిన ఓట్లను చూపించే విధానం అధికారులు ఓట్లకు సంబంధించి బ్యాలెట్ పత్రాలు లెక్కించే విధానం కట్టలు కట్టే పద్ధతి బాక్సుల్లో అభ్యర్థుల ఓట్లు వేసే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించారు.అధికారులు కూర్చునే విధానం పూర్తిగా నిఘ నీడలో ఉంటుందని బ్యాలెట్ బాక్సులు తెచ్చే విధానాన్ని రికార్డ్ చేస్తారని స్ట్రాంగ్ రూమ్ నుండి వచ్చినప్పటి నుండి వాటిని తిరిగి ప్యాక్ చేసేంతవరకు పూర్తిగా అప్రమత్తంగా వివరించాల్సి ఉంటుంద న్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఎన్నికలు నిర్వహించబడతాయని పోలింగ్ బూత్ లో ఉన్న అధికారులు ఎలాంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని బ్యాలెట్ పేపర్లు సీరియల్ నెంబర్లు ప్రకారం ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు ఆరేపల్లి రాజయ్య, కే లింగయ్య,డి శ్రీనివాస్, దివాకర్, ఎస్ రత్నాకర్ రెడ్డి, వి అన్నపూర్ణ, లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.



## పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి) :** రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా గోదావరిఖని టూటౌన్ పోలీసులు సోమవారం కాలనిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్రావు ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుండి షిర్కే బస్టాండ్, శ్రీలంక షిర్కే మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ... ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు, ప్రజలు సహకరించాలన్నారు. ఎలక్షన్ కమీషన్ నిబంధనలకు విరుద్దంగా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు. ఈ ర్యాలీలో ఎసైలు అహ్మదుల్లా, ప్రసాద్, ఎఎస్సై తిరుపతిరెడ్డి, రావుఫ్, శంకర్, సీహెచ్. రాజయ్య, మునిగంటి కనకయ్య, నరేందర్, రాజ్ కుమార్, అప్రోజ్, దేవేందర్రావు, అఖిల్, మల్లేశ్వరీ, శ్రీలత, అంజలీ, హొూంగార్డు శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబంలో మానసిక ఆరోగ్యం ముఖ్యమైనది

- సోషల్ మీడియా వ్యామోహం యువతను తప్పుదోవ పట్టిస్తోంది
- సైబర్ మోసల పట్ల జాగ్రతాగా ఉండాలి ❑యువతలో పెరుగుతున్న ఒత్తిడి,కుంగుబాటు




**సదా శివనగర్ ఫిబ్రవరి 9 (జనంసాక్షి)** ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ ప్రగతి, వెలుగు గ్రామ సంఘాల సమావేశంలో పాల్గొని మానసిక ఆరోగ్యం, సామాజిక మాద్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగంలో యువత, ప్రజలు మరియు సైబర్ నేరాలుఅంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ కుటుంభంలో మానసిక ప్రశాంతత కోల్పోతే కుటుంభం మరియు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పిల్లలు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించరు కుటుంభం మానసికంగ ఆరోగ్యంగా ఉన్నప్పుడు అన్నీ సక్రమమంగా జరుగుతాయి. ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు విపరీతంగా పెరిగిపోయింది పిల్లలు మరియు పెద్దలు తేడా లేకుండా మాదక ద్రవ్యాలకు బానిస అయి విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి, సామజిక మాధ్యమాల (వాట్సప్, పేస్ బుక్, ఇంస్టాగ్రామ్, స్నాప్ చాట్,యూట్యూబ్ మొదలగునవి) వినియోగం విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు .ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలని అని తెలిపారు. సమావేశంలో గ్రామ సంఘం అధ్యక్షులు జి భూదేవి, యం లలిత, సీసీ ఆంజనేయులు, పర్యవేక్షణ సమాఖ్య ప్రతినిధి లత, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి

కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అధిక శాతం పెద్దపల్లి లో వచ్చిందని, ఈరోజు ప్రజలు, వేములవాడ, కొండగట్టు, యాదాద్రి నరసింహస్వామి ఆలయం వెల్లిన సాఫీగా దర్శనం జరుగుతుందని అన్నారు. పెద్ద పల్లి పట్టణ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం కొనసాగుతుందని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు, సహకారంతో వేలకోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ప్రజలందరూ ఒకసారి ఆలోచించాలని ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో 50 కోట్ల నిధులు తీసుకొచ్చి 28 కోట్లు ఖర్చు పెట్టారని దానికి 50 సార్లు పాలాభిషేకం చేశారని ఎద్దేవ చేశారు వారి వ్యాపారం లబ్ధి కోసం పబ్బం గడిపారని ప్రజలకు ఇల్లు కట్టుకుందామంటే ఎన్నో ఆంక్షలు విధించారని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డి ఎం ఎఫ్ టి మరియు వివిధ నిధుల ద్వారా పెద్ద పెల్లి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాబోయే కాలంలో పెద్దపల్లి పట్టణంలో బైపాస్ నిర్మాణం, దళితులకు అంబేద్కర్ భవన నిర్మాణం, చేస్తామని, హిందువులకు ఎకరాలు ప్రభుత్వ స్థలం గుర్తించి ఇందు స్పెషల్ వాటిక నిర్మాణం చేపడతామని, మైనార్టీ ప్రజలకు షాదీ ఖానా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, పట్టణంలో ముగ్గురు వ్యక్తులు చనిపోతే శ్రీనిధి ద్వారా పది లక్షలు మంజూరు చేశామని, రైతులందరికీ రుణమాఫీ, సన్న సన్న వడ్లకు బోనస్ రైతు రుణమాఫీ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రైతులకు బ్యాంకు ఖాతాలో జామ అయ్యాయని తెలిపారు. 36 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. గతంలో ప్రభుత్వంలో లేకున్నా ప్రతిపక్ష నేతగా అందరి పక్షాన అహర్నిశలు కష్టపడి పనిచేసిన వ్యక్తి నాని విజయ రమణారావు ఏమి ఆశించకుండా ప్రజల కొరకే నిలబడే వ్యక్తినని నా గురించి మీ అందరికీ తెలుసు గనుక కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పెద్ద పెల్లి పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తామని తెలిపారు. ఎమ్మెల్సీభాను ప్రసాద్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి ఏమి జరగలేదని గతంలో ఉన్న నాయకులు ఏమి చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని నా అండదండలు కూడా ఎమ్మెల్యేకు ఉంటాయని 36 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని పెద్ద పెల్లిలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ఈమె వ్యక్తం చేశారు. పెద్ద పెల్లి పట్టణ ప్రజలు ఒకసారి ఆలోచించి 36 వార్డుల్లో ఒకరు ఇద్దరు తప్ప అందరి యువకులే ఉన్నారు కనుక వాళ్ళు గెలిస్తే ఉత్సాహంతో పనిచేస్తారని నమ్మకం ఉన్నదని తెలిపారు. వాళు గెలిస్తే పెద్దపల్లి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తే మరొకసారి అవకాశం ఉంటుందని జోష్యం చెప్పారు. కాబట్టి ప్రజలందరూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీమెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చక్రవర్తి ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పెద్దపల్లి మాజీ ఎంపీపీ సందన వేణి సునీత రాజేందర్ యాదవ్, పలు గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు, 36 వార్డుల అభ్యర్థులు, వార్డుఇన్చార్జీలు పాల్గొన్నారు.

### పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో

# బిజెపి జెండా ఎగరడం ఖాయం

**○ కేంద్ర సాంస్కృతిక పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి**




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**
పార్లమెంటు పరిధిలో మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని కేంద్ర సాంస్కృతిక పర్యాటక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంచిర్యాల పర్యటనకు వెళుతున్న మంత్రిని స్థానిక బిజెపి పార్టీ శ్రేణులు అల్పాహార విందుకు ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉందని ప్రతి రాష్ట్రాన్ని అద్భుత రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ప్రాంతాన్ని సైతం కోట్లాది రూపాయల నిదులు కేటాయించి అభివృద్ధి పరిచావని ఇక్కడి ప్రభుత్వం మాత్రం కేంద్రం ఇచ్చే పథకాలకు పేర్లు మార్చి వినియోగిస్తున్నారని సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిగా మారిందని ఈ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అనేక అభివృద్ధి సంక్షేమాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో పాలించిన బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేంద్రం ఇచ్చిన నిధులతోనే రాష్ట్రంలో పాలన చేపట్టాయని కేవలం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఫ్రీ బస్సు ప్రవేశపెట్టింది తప్ప మిగిలిన పథకాలు అన్ని కేంద్రానివే అని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మర్శించిందని తెలిపారు. ప్రజలందరూ గమనిస్తున్నారని మున్సిపల్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో బిజెపి పార్టీ మున్సిపాలిటీలపై జెండా ఎగరవేయడం ఖాయమని జోస్యం చెప్పారు సుల్తానాబాద్, పెద్దపల్లి, మంథని, గోదావరిఖని, మంచిర్యాల్ తదితర ప్రాంతాలలో బిజెపి బలంగా ఉందని ప్రజలందరూ బిజెపిని ఆదరించి ఓట్లు వేసి కౌన్సిలర్లను గెలిపించాలని రానున్న రోజుల్లో మున్సిపాలిటీలను కేంద్రం నిధులతో అద్భుతంగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల స్టార్ క్యాంపినర్ రాణి రుద్రమదేవి తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీ శ్రేణులు మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల సత్తా

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**



సుల్తానాబాద్‌లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో అద్భుత ప్రతిభను కనబరిచి ఘన విజయం సాధించారు. ఆదివారం హైదరాబాద్‌లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో బహుమతులు గెలుచుకుని పాఠశాలకు గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ పోటీల్లో ఎం.కృతిక (3వ తరగతి) జూనియర్ విజువలైజేషన్ కేటగిరీలో ఛాంపియన్ అవార్డుతో మొదటి స్థానం,ఎం. రితన్య (6వ తరగతి) సీనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం,హన్విక (5వ తరగతి) సీనియర్ అబాకస్ రైజింగ్ స్టార్ విభాగంలో నాలుగో స్థానం,మాన్విత (1వ తరగతి) స్టార్ జూనియర్ అబాకస్ జీనియస్ అవార్డులో మూడవ స్థానం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థుల ఈ ఘనత పాఠశాల స్థాయిని మరింత పెంచిందని పాఠశాల హర్షం వ్యక్తం చేశారు.నిరంతర శిక్షణ, క్రమశిక్షణ, తల్లిదండ్రుల సహకారంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కార్పొరేషన్‌లో 60 కార్పోరేటర్స్ గెలిచి మేయర్ కైవసం చేసుకోవాలి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 09 (జనంసాక్షి):**
రామగుండం కార్పొరేషన్‌లో 60 కార్పోరేటర్‌లు గెలిచి మేయర్ కైవసం చేసుకోవాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు అన్నారు. సోమవారం 7 డివిజన్‌లలో పెద్దఎత్తున ప్రచారం, ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే మగ్గుచూపుతున్నారని వారి ఆదరణ చూస్తేనే అర్థమయిపోతుందన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలందరూ కాంగ్రెస్కే ఓటేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే నిరుపేదలకు అండగా ఉంటుందని ప్రజలే చెప్తున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా లేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందేలాగా ఎక్కడ అవినీతి జరగకుండా, మహిళా సంఘాలకు డ్వాక్రా ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బీ. శంకర్‌నాయక్, దేవనపల్లి చక్రపాణి, గడ్డం భాగ్యలక్ష్మీతిరుపతి, బత్తిని స్వరూపశ్రీనివాస్,మారెల్లి సుశీలారాజిరెడ్డి, అనుము స్వరూపరాములు, బండ రమేష్ రెడ్డి, నాయకులు పోగుల వీరారెడ్డి, మషూక్ రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

# 50 కోట్ల తో సుల్తానాబాద్ మున్సిపల్ కు నూతన శోభ.4 కోట్ల రూపాయలతో నూతన బస్టాండు నిర్మాణం

- ○ నాలుగు కోట్లతో నూతన ఐబి నిర్మాణానికి కృషి
- ○ నియోజకవర్గంలో నీళ్లు పారించినట్లు నిధులను పారిస్తా.
- ○ అంబేద్కర్ కాంశ్య విగ్రహం సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తా!!
- ○ 65 లక్షల రూపాయలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాం!!
- ○ సెంటర్ లైటింగ్ తో మున్సిపల్ ను అద్భుత పట్టణంగా తీర్చి దిద్దుతా!!!
- ○ గత పాలకులు తరలించిన కార్యాలయాలను తిరిగి తెచ్చా!!
- ○ 15 కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించండి
- ○ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :**
మున్సిపల్ ను మరో 50 కోట్లాది రూపాయలతో అద్భుత నగరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సోమవారం చివరి రోజు మున్సిపల్ పరిధిలోని 15 వార్డు ల అభ్యర్థులతో కలిసి మున్సిపాలిటీలో పూసాల ఆరెపల్లి నుండి భారీ బైక్ ర్యాలీ ని అన్ని వార్డుల మీదుగా నిర్వహించారు. అనంతరం స్థానిక తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి15 వార్డుల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన రెండు సంవత్సరాల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఉన్న సాన్నిత్యంతో పెద్దపల్లి నియోజకవర్గంలో నీళ్లు పారినట్లు నిధులను పారించానని 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారని అన్నారు. 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతం నుంచి అన్ని కార్యాలను తరలించకపోయినా అసమర్థ పాలనను సాగించిన పార్టీ అని అన్నారు. గత పాలకులు ప్రజలకు చేసింది శూన్యమని పెద్దపల్లి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టించారని సుల్తానాబాద్ మండలం పై సమితి తల్లి ప్రేమను చూపారని పేర్కొన్నారు. తాను అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలోనే ప్రజల కోరిక మేరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నానని సుల్తానాబాద్ లో నాలుగు కోట్లతో నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ చెరువు తోపాటు కుంటాలను బతుకమ్మ ఘాటుగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. చెరువును అద్భుతంగా మలచి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలు సాయంత్రం వేళల్లో ఉల్లాసంగా గడిపే విధంగా అద్భుతంగా నగరంగా మారుస్తామని అన్నారు. అభివృద్ధి నిరంతర ప్రక్రియగా ముందుకు సాగుతామని . సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని . ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణాన్ని



రెండు సంవత్సరాల కాలంలో 20 కోట్లతో అభివృద్ధి చేశామని 15 కోట్లు టెండర్లు పిలిచి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. పెద్ద చెరువును ఎనిమిది కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని ఐబి పాత భవనాన్ని కూల్చివేసి 4 కోట్లతో నూతన భవనాన్ని నిర్మాణం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. చిరు వ్యాపారులకు 65 లక్షల రూపాయలతో నూతన షెటర్ల నిర్మాణం చేపట్టి అందించామన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన అంబేద్కర్ కాంశ్య విగ్రహం. తన సొంత ఖర్చులు 8 లక్షలు అయినా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద నూతన ఐలాండ్ నిర్మాణం చేపడతానని అలాగే మజీద్ చౌరస్తా నుండి గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణం సెంటర్ లైటింగ్ నిర్మాణం చేపడతానని తెలిపారు. ముఖ్యమంత్రి తో తనకున్న సాహిత్యం ద్వారా డైనింగ్ టేబుల్ పై కూర్చుని సంతకం చేపించి మరీ నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డ్ కౌన్సిలర్ల ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పాత భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణం చేపట్టి మైదానాన్ని అద్భుతంగా మలచి వర్షపు నీరును బయటికి వెళ్లేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఉగాది అనంతరం శ్రీరాంపూర్ చౌరస్తా పూర్తిగా వెలుగులతో అద్భుతంగా మలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాశరావు, ఆయిల రమేష్, శ్రీగిరి శ్రీనివాస్, 15 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థుల తోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో ఓటర్ స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం ఉంది

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అరుణశ్రీ..

**గోదావరిఖని, జనంసాక్షి :** మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో ఆన్‌లైన్‌లో కూడా ఓటర్ స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం ఉందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు.పోలింగ్ కేంద్రం చిరునామా, ఓటర్ క్రమ సంఖ్య తెలుసుకోవడానికి ఉపకరించే ఈ ఓటర్ స్లిప్పులను రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆధ్వర్యంలో ఇప్పటికే ఇంటింటికీ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.అయితే ఇక్కడ ఓటు ఉండి ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు కూడా ఈ స్లిప్పులను పొందడానికి తెలంగాణ రాష్ట్రం ఎన్నికల సంఘం వెబ్ సైట్ సందర్శించి 'డౌన్ లోడ్ ఓటర్ స్లిప్ బై ఎపిక్ ఐ డి అర్బన్ 2025' విండో తెరిచి జిల్లా, మునిసిపాలిటీ, వార్డు ,ఎపిక్ ఐడి అనగా ఓటర్ గుర్తింపు కార్డు నెంబర్ వివరాలు ఇవ్వగానే ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్ అవుతుందని అన్నారు. నేరుగా https://tsec.gov.in/voterSlipUlb.do అనే లింక్ తో వెబ్‌సైట్‌లో కెళ్ళి పైవివరాలని ఇచ్చి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా పోల్ ) యాప్ ద్వారా కూడా ఓటర్ స్లిప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె కోరారు.



## బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్,అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు

○పోటీ చేసే హక్కు ప్రతి పార్టీకి ఉంటుంది
○ బిఆర్ఎస్ పార్టీ 15 వార్డులలో విజయం ఖాయం
○ గత పది సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశాం

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :** ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పార్టీ పోటీ చేసే హక్కు ఉంటుందని అలాంటి హక్కును అధికార పార్టీ కి చెందిన వ్యక్తులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తగదని, మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి ఒరుగంటి రమణ రావు రాష్ట్ర బీ ర్ యస్ పార్టీ నాయకులు సూచించారు. గత పది సంవత్సరాల కాలంలో బీ ర్ యస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసింది బి ఆర్ఎస్ పార్టీ ఏనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మభ్యపెడుతుందని మర్శించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీ ర్ యస్ పార్టీ నాయకులు కౌన్సిలర్ 15 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో జూపల్లి సందీప్ రావు ,పారుపల్లి గుణపతి ,పాల రామారావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ,అరుణ్ గౌడ్ ,కోడం అజయ్ ,బాబురావు ,మల్లికార్జున్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు..

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సెక్షన్ 163 అమలు..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు,మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, చెన్నూర్, క్యాతనపల్లి, బెల్లంపల్లి, లక్సెట్టిపేట్ మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరి 11న జరగనున్న నేపథ్యంలో పైపేర్కొన్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 9 సాయంత్రం 5:00 గంటల నుండి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు,13-02-2026 ఉదయం 8:00 గంటల నుండి కౌంటింగ్,ఫలితాల వెల్లడింపు పూర్తయ్యేవరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ అమల్లో ఉంటుందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.ఈ ఆంక్షల కాలంలో నలుగురికి మించి గుంపులుగా చేరడం పూర్తిగా నిషేధమని తెలిపారు.ఎన్నికల వాతావరణాన్ని ఉద్రిక్తం చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలు,కవ్వింపు చర్యలు,గొడవలకు దారితీసే ప్రవర్తన ఏదైనా చోటుచేసుకున్నట్లయితే వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విధి నిర్వహణలో ఉన్న పోలీసులు,అటవీ అధికారులు,కేంద్ర బలగాలు, హోమ్‌గార్డులు మరియు ఎస్‌పీఓలకు ఈ నిషేధాలు వర్తించవని స్పష్టం చేశారు.చట్టపరమైన అనుమతి లేకుండా ఊరేగింపులు, ర్యాలీలు, సమావేశాలు నిర్వహించరాదని, పోలింగ్ కేంద్రాల ఒక కిలోమీటర్ పరిధిలో కర్రలు,కత్తులు, తుపాకులు లేదాఎలాంటి మారణాయుధాలతో సంచరించడం పూర్తిగా నిషేధమని సీపీ తెలిపారు.తాత్కాలిక నిర్మాణాలైన షామియానాలు,పందిళ్లు ఏర్పాటు చేయడానికి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. మైకులు,లౌడ్‌స్పీకర్ల ద్వారా పాటలు ప్రసారం చేయడం,సభలు నిర్వహించడం,ప్రజలను ఒక వర్గం మీద మరొక వర్గం మీద రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం నిషేధమని తెలిపారు.ఎన్నికల సమయంలో చట్టబద్ధమైన అధికారాన్ని ధిక్కరించే విధమైన ప్రకటనలు, ఫ్లకార్డులు,గుర్తులు ప్రదర్శించడం కూడా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.

## స్విమ్మింగ్ పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థికి గోల్డ్ మెడల్..



గోదావరిఖని, జనంసాక్షి : స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో సోమవారం జిల్లా స్థాయి సీఎం కప్-- 2025 స్విమ్మింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి.అంతర్గాం జెడ్పీహెచ్ఎస్ పీడీ శోభారాణి, స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోటీలు సజావుగా సాగాయి.ఈ పోటీలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 30 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రామగుండంలోని లింగాపూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న కట్కూరి విష్ణుదీప్, బ్యాక్ స్ట్రోక్100 మీటర్ల విభాగంలో సత్తా చాటుకొని గోల్డ్ మెడల్ సాధించాడు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విష్ణుదీప్‌ను స్కూల్ ప్రిన్సిపాల్, అంతర్గాం జెడ్పీహెచ్ఎస్ పీడీ శోభారాణి,స్విమ్మింగ్ కోచ్ కృష్ణమూర్తి అభినందించారు.అలాగే గ్రూప్-1 ఫ్రీస్టైల్ 100 మీటర్ల విభాగంలో కె.బాలాజీ ప్రథమ స్థానం,ఎం.అర్జున్ ద్వితీయ స్థానం దక్కించుకున్నారు.బటర్‌ఫ్లై 100 మీటర్లలో ఎం.అర్జున్ ప్రథమ స్థానం సాధించగా, కే.ప్రణీత్ రెండో స్థానంలో నిలిచారు.చిన్నారుల నుంచి యువకుల వరకు క్రీడాకారులు తమ ప్రతిభను చాటుతూ ప్రేక్షకులను అలరించారు.ఈ పోటీల్లో కేజీబీవీ అంతర్గాం పీఈటీ మౌనిక, కేజీబీవీ రామగుండం పీఈటీ నిర్మల,కృష్ణవేణి స్కూల్ పీఈటీ అంజలి,ఇతర క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని జిల్లా యువజన, క్రీడా అధికారి ఏ.సురేష్ తెలిపారు.జిల్లాలో క్రీడల అభివృద్ధికి సీఎం కప్ పోటీలు దోహదపడుతున్నాయని ఆయన అన్నారు.

## చివరి రోజు ప్రచారాల హోరు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 09(జనంసాక్షి) :** ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం సోమవారం చివరి రోజు కావడంతో మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించిన వివిధ పార్టీల కౌన్సిలర్ అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. 9వ వార్డు ఫార్వార్డ్ పార్టీ నుండి పోటీ చేస్తున్న గొట్టం మహేష్ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించగా, 15వ వార్డు బీ ర్ యస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ భారీ ర్యాలీగా వెళ్లి ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఐదవ వార్డు బీ ర్ యస్ పార్టీ అభ్యర్థి పారుపల్లి జ్ఞానేశ్వరి గుణపతి ర్యాలీ చేపట్టగా ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గరిగే శోభారాణి వార్డులలో ర్యాలీలు నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా..

## ○ 37వ డివిజన్ అభ్యర్థి పెంచాల ధనలక్ష్మీ-రాజు పటేల్..



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం కార్పొరేషన్ 37వ డివిజన్ ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని.. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపెడుతానని 37వ డివిజన్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పెంచాల ధనలక్ష్మీ-రాజు పటేల్ అన్నారు.సోమవారం 37వ డివిజన్ గాంధీనగర్‌లో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఆర్జీ-1 కోశాధికారి దుర్గం శ్రీనివాస్‌తో కలిసి పెద్దఎత్తున ర్యాలీ తీశారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ఓటు వేయాలని ధనలక్ష్మీ-రాజు పటేల్ అభ్యర్థించారు. డివిజనల్ అనేక సమస్యలు పరిష్కరించాల్సి ఉందని ఆమె తెలిపారు.తనను గెలిపిస్తే సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని ధనలక్ష్మీ-రాజు పటేల్ తెలిపారు.ప్రత్యేక ప్రణాళికతో సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా రోడ్ల సుందరీకరణ, మంచినీటి సదుపాయం,తదితర సమస్యలకు పరిష్కారం చూపిస్తానని ఆమె పేర్కొన్నారు. 37వ డివిజన్ ప్రజలకు ఎలాంటి చిన్నసమస్య వచ్చిన అండగా నిలబడుతానని హామీ ఇచ్చారు.తనను మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా డివిజన్‌లో పరిశుభ్రత..పారిశుద్ధ్యం ప్రత్యేక దృష్టి పెడుతానని అన్నారు.యువతకు ఉపాధి కోసం ప్రయత్నం చేస్తానన్నారు.అదే విధంగా మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు తనవంతు సహాయం చేస్తానని తెలిపారు.మౌలిక వసతుల సదుపాయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ధనలక్ష్మీ పేర్కొన్నారు.ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేయాలని డివిజన్ ప్రజలను ధనలక్ష్మీ-రాజు పటేల్ కోరారు.ప్రచారంలో 37వ డివిజన్ పెద్దమనుషులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

